క్లుప్తంగా

కలెక్టరేట్‌లో ఏటీఎం ప్రారంభం



ఏటీఎం సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

దురాజ్‌పల్లి : జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని జీ 2రూంలో ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ ఏటీఎంను కలెక్టర్ ఎస్. వెంకట్రావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉద్యోగులు, కలెక్టరేట్‌కు వచ్చే ప్రజల సౌకర్యార్థం అడిగిన వెంటనే ఏటీఎం ఏర్పాటు చేసినందుకు ఆర్ఎంకు, బ్యాంకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఏజీఎం జ్యోతిలక్ష్మి, ఎల్‌డీఎం బాపూజీ, జిల్లా అధికారులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ పరిశీలన



అర్వపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ, సిబ్బందికి సూచనలిస్తున్న డీఎస్పీ నాగభూషణం

అర్వపల్లి : అర్వపల్లి పోలీస్ స్టేషన్‌ను డీఎస్పీ పరికె నాగభూషణం శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. అలాగే ఎస్ఐ, సిబ్బందితో సమావేశమై సూచనలు చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెట్టకుండా చూడాలన్నారు. సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని సూచించారు. గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఇందనూరి మహేందర్ నాథ్, హెడ్ కానిస్టేబుల్ పిట్టల రవి, సిబ్బంది బుచ్చయ్య, రాజా, శ్రీను పాల్గొన్నారు.

పట్టణ ప్రజలు మోసపోవద్దు

సూర్యాపేట : అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్‌లతో ప్రజలు మోసపోవద్దని మున్సిపల్ కమిషన్ రామానుజుల రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. పట్టణ ప్రజలకు 8125640354 నుంచి ఫోన్ కాల్స్ వచ్చి ఇంటి పన్ను, నల్లా బిల్లు చెల్లించాలని అడుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాంటి ఫోన్లు వస్తే వెంటనే మున్సిపల్ ఆర్ఓ సెల్ 9849908250కు ఫోన్ చేసి చెప్పాలని ప్రజలకు సూచించారు. ఇంటి పన్నులు, నల్లా బిల్లులను మున్సిపల్ బిల్ కలెక్టర్లకు లేదా మున్సిపల్ కార్యాలయంలో మాత్రమే చెల్లించాలని, అనంతరం రసీదు పొందాలని అన్నారు.

నిబంధనలు పాటించాలి



సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

సూర్యాపేట క్రైం: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ నవీన్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు చౌరస్తాల్లో ఫ్రీ లెఫ్ట్ బోర్డులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంతోష్ పాల్గొన్నారు.

ఎంపీ టికెట్‌కు చెవిటి వెంకన్న దరఖాస్తు



హైదరాబాద్‌లో దరఖాస్తు చేసుకుంటున్న చెవిటి వెంకన్నయాదవ్

తుంగతుర్తి/నాగారం : భువనగిరి పార్లమెంట్ టికెట్ కోసం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ శుక్రవారం గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీసీ యాదవ వర్గానికి చెందిన తనకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీ టికెట్ కేటాయించాలని అధిష్టానాన్ని కోరినట్లు తెలిపారు. ఆయనతో పాటు రేగటి రవి, రేతినేని శ్రీనివాస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

ఒలింపియాడ్‌లో ప్రతిభ

సూర్యాపేట రూరల్ : ఇటీవల జరిగిన మ్యాథ్స్ ఒలింపియాడ్ పరీక్షల్లో పట్టణ పరిధిలోని శాస్త్ర పాఠశాల 8వ తరగతి విద్యార్థిని ఎస్.శరణ్య రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో నిలిచినట్లు పాఠశాల చైర్మన్ చంద్రశేఖర్ తెలియజేశారు. డైరెక్టర్లు కరుణారావు, పుష్పలతలు శుక్రవారం విద్యార్థిని అభినందించారు.



విద్యార్థిని సన్మానిస్తున్న పాఠశాల చైర్మన్

ప్రత్యేకాధికారులు బాధ్యతల స్వీకరణ

తిరుమలగిరి : గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల పాలన ముగియడంతో శుక్రవారం ప్రత్యేక అధికారులు బాధ్యతలు స్వీకరించారు. వెలిశాల, చింతలకుంట తండాకు తహసీల్దార్ రమణారెడ్డి, తాటిపాముల, మర్రికుంట తండాకు ఎంపీడీఓ ఉమేష్‌చారి, తొండ, మొండిచింత తండాకు మండల పంచాయతీ అధికారి మారయ్య, రాజానాయక్ తండా, ఖోక్యా నాయక్ తండాకు డిప్యూటీ తహసీల్దార్ చాంద్‌మహ్మద్, కేఆర్‌కే తండా, బండ్లపల్లి గ్రామాలకు పంచాయతీరాజ్ ఏఈ టి.రవికుమార్, సిద్ధిసముద్రం, గుండెపురి గ్రామాలకు వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, రాఘవపురం, జలాల్‌పురం గ్రామాలకు మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, మామిడాల, ఖోక్యా నాయక్ తండాకు పశు వైద్యాధికారిని సీహెచ్.రజిత బాధ్యతలు స్వీకరించారు.

సూర్యాపేట రూరల్ : ప్రభుత్వం అందిస్తున్న నిధులతో గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో గ్రామ పంచాయతీలకు ఇన్‌చార్జ్‌లను నియమించారు. తాళ్ల ఖమ్మంపహాడ్, రామ్లాతండా గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారిగా ఎంపీడీఓ శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. కేసారం గ్రామ ప్రత్యేక అధికారిగా తహసీల్దార్ శ్యాంసుందర్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు.

చివ్వెంల : మండల పరిధిలోని గ్రామాల్లో ప్రత్యేకాధికారులు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మండలంలో 31 గ్రామ పంచాయతీలు ఉండగా రెండు గ్రామాలకు, మూడు గ్రామాలకు ఒకరి చొప్పున ప్రత్యేక అధికారులను కేటాయించారు. గ్రామాల వారీగా ప్రత్యేక అధికారుల వివరాలు.. 1)కే.శ్రీనివాస్‌రావు, ఇరిగేషన్ డీఈ (బలాపురం ఎంజీ నగర్ తండా), 2) ఎల్. లక్ష్మి, ఎంపీడీఓ (చివ్వెంల, అక్కలదేవిగూడెం , పాండ్యానాయక్ తండా), 3)ఎస్.మౌనిక, ఇరిగేషన్ ఏఈ (బద్యాతండా, పిల్లలజెగ్గుతండా, జయరాంగుడితండా), 4) ఎం.రంగారావు, తహసీల్దార్ (భీమ్లా తండా, బి.చందుపట్ల, మొగ్గయ్యగూడెం), 5) ఈ. రమేష్, ఇరిగేషన్ ఏఈ (గాయంవారిగూడెం, రోళ్ల బండతండా), 6) ఆర్.శ్రీవాణి, సీడీపీఓ, ఐసీడీఎస్ (గుంపుల, తుల్జారావుపేట), 7) సీహెచ్.యాదగిరి, సీహెచ్ఓ (గుంజలూరు, జి.తిర్మలగిరి), 8) డి.ఝాన్సీ, నాయబ్ తహసీల్దార్ (లక్ష్మణ్‌నాయక్‌తండా, పులితండా), 9) కె.నవీన్‌రెడ్డి, ఏఈ మిషన్ భగీరథ (మోదిన్‌పురం, తిమ్మాపురం), 10)ఎం.పాండు, డీఈ, మిషన్ భగీరథ (మున్యానాయక్ తండా, రాజుతండా) 11) డి.లింగానాయక్, పీఆర్ ఏఈ (పాశ్యానాయక్ తండా, సేవాలాల్ తండా), 12) పి.సంతోష్ కుమార్, వైద్యాధికారి (వట్టిఖమ్మంపహాడ్, సూర్యానాయక్ తండా), 13) ఏ.ఆశాకుమారి, వ్యవసాయ అధికారి (ఉండ్రుగొండ, వల్లభాపురం), 14) టి.గోపి, ఎంపీఓ (వాల్యతండా).



తిరుమలగిరి : వెలిశాలలో జీపీ రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ రమణారెడ్డి



ఆత్మకూరులో బాధ్యతలు స్వీకరిస్తున్న తహసీల్దార్ కృష్ణయ్య

జాజిరెడ్డిగూడెం మండల అధికారులు వీరే..

అర్వపల్లి : సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించారు. అన్ని పంచాయతీలకు గెజిటెడ్ అధికారుల నియామకం చేపట్టారు. అడివెంల, రామన్నగూడెం గ్రామ పంచాయతీలకు తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం గ్రామాలకు ఎంపీఓ డి.సందీప్‌కుమార్, పర్సాయపల్లి, బొల్లంపల్లి గ్రామాలకు పీఆర్ ఏఈ అశోక్, కుంచమర్తి, ఉయ్యాలవాడ గ్రామాలకు ఎంఈఓ బి.బాలునాయక్, కాసర్లపహాడ్, వేల్పుచర్ల గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కె.మహేష్, తిమ్మాపురం, కోమటిపల్లి గ్రామాలకు ఏఓ ఆర్.శశిధర్‌రెడ్డి, లోయపల్లి, నాన్యతండా గ్రామాలకు మండల పశు వైద్యాధికారి డాక్టర్ అర్జున్, కొమ్మాల, సూర్యనాయక్‌తండా గ్రామాలకు సీహెచ్ఓ ఎల్.చరణ్, కోడూరు గ్రామపంచాయతికి నీటిపారుదల శాఖ ఏఈ జి .హరిస్వరూప్‌లను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు ఎంపీడీఓ కతురోజు ఉమేష్ తెలిపారు.

నాగారం : గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో మండలంలోని గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. మండలంలో 14గ్రామ పంచాయతీలు ఉండగా శుక్రవారం ప్రత్యేక అధికారులు బాధ్యతలను స్వీకరించారు. వర్ధమానుకోట, పేరబోయినగూడెం గ్రామాలకు ప్రత్యేక అధికారిగా తహసీల్దార్ వి.బ్రహ్మయ్య, నాగారం, శాంతినగర్ గ్రామాలకు ఎంపీడీఓ జి.శోభారాణి, ఫణిగిరి, మామిడిపల్లి గ్రామాలకు ఎంపీఓ ధార శ్రీనివాస్, ఈటూరు, మాచిరెడ్డిపల్లి గ్రామాలకు పీఆర్ డీఈఈ కొండయ్య, డి.కొత్తపల్లి, నర్సింహులగూడెం గ్రామాలకు డిప్యూటీ తహసీల్దార్ షాహిన్‌బేగం, పస్తాల, నాగారంబంగ్లా గ్రామాలకు మండల వ్యవసాయశాఖ అధికారి పి.గణేష్, పసునూర్, లక్ష్మాపురం గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ సీహెచ్ చందనలను ప్రత్యేక అధికారులుగా ప్రభుత్వం నియమించింది.

ఆత్మకూర్(ఎస్) : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శుక్రవారం నుంచి అధికారుల పాలన ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీల్లో అధికారులు బాధ్యతలు స్వీకరించారు.

నూతనకల్ మండలంలో..

నూతనకల్ : సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. మండల కేంద్రానికి ఏఓ మురళీబాబు, మిర్యాల, లింగంపల్లి గ్రామాలకు ఎంపీడీఓ ఇందిర, తాళ్లసింగారం, సోమ్లాతండా గ్రామాలకు తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎర్రపహాడ్, దిర్శనపల్లి గ్రామాలకు ఎంపీఓ శశికళ, చిల్పకుంట్ల, యడవెళ్లి గ్రామాలకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గుండురావు, మాచనపల్లి, అల్లుగూరుకు ఎంఈఓ రాములు నాయక్, పెద నెమిల, కొత్త తండా గ్రామాలకు నాయబ్ తహసీల్దార్ శ్రీధర్‌నాయక్, టీక్యాతండాకు మండల పశువైద్యాధికారి రవికుమార్, బిక్కుమళ్ల గ్రామానికి పంచాయతీరాజ్ ఏఈ లావణ్య, బక్కహేమ్లాతండాకు మిషన్ భగీరథ ఏఈ ఎం. అశోక్, వెంకెపల్లి గ్రామానికి సూపరింటెండెంట్ రామకృష్ణ ప్రత్యేక అధికారులుగా నియమితులయ్యారు.

కాంగ్రెస్‌తోనే ప్రజాస్వామ్య పాలన

మద్దిరాల : కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజాస్వామ్య పాలన అందుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండల కేంద్రంలో నాఫెడ్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన అగ్రోఫెడ్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, ఎంపీటీసీ మార్త అనిత కృష్ణమూర్తి, ఏడీఏ జగ్గునాయక్, తహసీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ సరోజ, హార్టికల్చర్ అధికారి శ్రవంతి, ఏఓ వికాస్ పాటిల్, వెటర్నరీ అధికారి అసిఫా, నాయకులు పచ్చిపాల వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, పాక అమృతమల్లు తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాలలో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

ఉన్నత లక్ష్యాలను సాధించాలి

తిరుమలగిరి : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్య ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎం.షకీనా, సూర్యాపేట డీఎస్పీ టి.నాగభూషణం, డీసీఓ జి.అన్నపూర్ణ, ఎంఈఓ బాలునాయక్, వైద్యాధికారి ఎం.వందన, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నూతనకల్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను ఎమ్మెల్యే మందుల సామేల్ శుక్రవారం పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో ఇమ్మారెడ్డి సుక్కమ్మ, ఇరుగు హుస్సేన్‌ల కుటుంబ సభ్యులను, చిల్పకుంట్లలో బిక్కి పద్మ, బాణాల చంద్రమ్మ, ఉప్పునూతల వెంకన్నల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధ, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, బాణాల సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు న్యాయం చేయాలని వినతి

తుంగతుర్తి : దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని పలువురు లబ్ధిదారులు శుక్రవారం అడ్డగూడూరులో ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తాము గత ఆరు నెలల క్రితం రెండవ విడత దళిత బంధు పథకానికి దరఖాస్తు చేసుకున్నామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం దళితబంధు మంజూరు చేసిందన్నారు. ఇంతలో ఎన్నికల కోడ్ రావడంతో నిధులు నిలిచిపోయాయని, ఎన్నికల కోడ్ ముందు గుర్తించిన లబ్ధిదారుల ఖాతాల్లో నిధులను వెంటనే జమ చేయాలని కోరారు. ఈ విషయంపై ఎమ్మెల్యే మందుల సామేల్ స్పందించి దళితబంధు విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పినట్లు వారు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో కొండ గడ్డల ఎల్లయ్య, ఆకారపు సైదులు, మల్లేపాక రాములు, పోలేపాక సోమయ్య, వీరయ్య, పరశు రాములు, వెంకన్న, చంటి, పరమేష్, సాయికిరణ్, వెంకటేష్, సైదులు, నాగయ్య, చంద్రయ్య, నర్సయ్య తదితరులు ఉన్నారు.



తిరుమలగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



చిల్పకుంట్లలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

రేపు వర్ధెల్లి రాములు సంస్మరణ సభ



మాట్లాడుతున్న బుర్ర శ్రీనివాస్

తుంగతుర్తి : ఈ నెల 4న కొత్తగూడెంలో జరిగే వర్ధెల్లి రాములు సంస్మరణ సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంస్మరణ సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి హాజరుకానున్నారని తెలిపారు. సీపీఎంకు వర్ధెల్లి రాములు చేసిన సేవలు మరవలేనివని అన్నారు. ఈ సభను సీపీఎం కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకురాలు తాటి విజయమ్మ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధుడు పిచ్చిరెడ్డికి నివాళి

నాగారం : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, నాగారం గ్రామ తొలి సర్పంచ్ గుంటకండ్ల పిచ్చిరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పిచ్చిరెడ్డి 97వ జయంతి సందర్భంగా మండల పరిధిలోని నాగారంబంగ్లాలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్లంల యాదగిరి, అనంతుల మల్లేశ్వరి, కరుణ కుమారి, బూర వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారాం, గోపగాని రవి, శ్రీకాంత్, కోట రామస్వామి, పాల్వాయి పున్నయ్య, మల్లేష్, కుటుంబ సభ్యులు, అభిమానులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నాగారంబంగ్లాలో పిచ్చిరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సిరాజొద్దీన్

భానుపురి : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు సిరాజొద్దీన్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ముస్లిం మైనార్టీ సంఘ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐకమత్యంతో ఉండి సమస్యలు పరిష్కారం చేసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారికి తప్పకుండా పదవులు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు నిజామోద్దీన్, పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షుడు ముజాఉద్దీన్, తన్వీర్, చివ్వెంల మైనార్టీ అధ్యక్షుడు ఎండీ.జాఫర్, ఆత్మకూరు మైనార్టీ అధ్యక్షుడు నజీర్, సాజిత్, సలీం, సిద్ధిక్, మున్నా, ఫయాజ్, చాంద్, నసీర్ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మద్దిరాల : మండల కేంద్రంలో శుక్రవారం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ మధు తెలిపారు. జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన మహేష్ అక్రమంగా మద్దిరాల నుంచి ట్రాక్టర్‌లో ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సెల్ నంబర్లు లింక్ చేసుకోవాలి

అర్వపల్లి : విద్యుత్ వినియోగదారులు తమ సెల్ నంబర్లను విద్యుత్ మీటర్ల సర్వీసులకు లింక్ చేసుకోవాలని ఏఈ వి.శ్రీకాంత్ కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. సెల్ నంబర్‌ను లింక్ చేస్తే విద్యుత్‌సంస్థకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు మెసేజ్ రూపంలో వస్తుందని చెప్పారు. అలాగే విద్యుత్‌కోత, మరమ్మతులు తదితర వివరాలు కూడా ఎప్పటికప్పుడు తెలుస్తాయని తెలిపారు. మీటర్ రీడింగ్ కోసం వచ్చే సిబ్బందికి వినియోగదారులు తప్పనిసరిగా సెల్ నంబర్లను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

కార్మికుల హక్కుల కోసం పోరాడేది సీఐటీయూ

దురాజ్‌పల్లి : దేశ వ్యాప్తంగా అన్ని రంగాల కార్మికుల హక్కుల కోసం పోరాడేది సీఐటీయూ మాత్రమేనని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు తెలిపారు. మున్సిపల్ పర్మినెంట్, అవుట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులు సుమారు 100మంది ఆయన సమక్షంలో జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం సీఐటీయూ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సూర్యాపేట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ కోసం సంఘం ఏర్పాటు చేసి జీతాలు పెంచుకున్న చరిత్ర ఒక్క సీఐటీయూకు మాత్రమే ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓగూటి దశరథ, కృష్ణ, పరశురాం, సైదులు, బొమ్మిడి పరశురాములు, వెంకన్న, నాగరాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నెమ్మాది వెంకటేశ్వర్లు

సంతోషిమాత ఆలయంలో పూజలు



పూజల్లో పాల్గొన్న సోమనర్సయ్య, భక్తులు

భానుపురి : శ్రీసంతోషిమాత అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనరసయ్య తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషి మాత ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో జరిగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకుడు వంశీకృష్ణ శర్మ, దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశంగుప్త, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, కమిటీ సభ్యులు బెలిదె అశోక్, దేవరశెట్టి సోమయ్య, పాలవరపు రాంమూర్తి, తాళ్లపల్లి రామయ్య, నామిరెడ్డి పాపిరెడ్డి, ముదిరెడ్డి లింగారెడ్డి, దేవరశెట్టి శ్రీకాంత్, దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె



పెన్‌పహాడ్ : లింగాల గ్రామంలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రణపంగ కృష్ణ, నాయకులు



అర్వపల్లిలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని లింగాల గ్రామంలో హమాలీ, బిల్డింగ్ వర్కర్‌ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులు, కార్మికులు, ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, సహజ వనరులను కార్పొరేట్ పరం చేస్తోందన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరాములు, నాగయ్య, సోమయ్య, సైదులు, వెంకన్న, కోటయ్య, తిరపయ్య, పుల్లయ్య, రామాంజి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న నిర్వహించే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకురాలు చెరుకు ఏకలక్ష్మి కోరారు. శుక్రవారం అర్వపల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మాగి లింగయ్య, కూర జహంగీర్, అరిగె నాగరాజు, వెంకన్న, మధు, అవిలయ్య, వజ్జె సైదయ్య పాల్గొన్నారు.

గ్రామాల మాజీ పాలకవర్గాలకు సన్మానం



అర్వపల్లి : పర్సాయపల్లిలో సన్మానం పొందిన మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు



మద్దిరాల : కుక్కడం గ్రామంలో మాజీ సర్పంచ్‌ను సన్మానిస్తున్న వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది

అర్వపల్లి : పదవీకాలం పూర్తి కావడంతో శుక్రవారం మండల పరిధిలోని పర్సాయపల్లి గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గాన్ని పంచాయతీ కార్యాలయంలో ఎంపీటీసీ రాచకొండ గీతాసురేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడారు. ప్రజలకు ఐదేళ్లు సేవ చేయడం తమ అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుప్పాల శేఖర్, మాజీ ఎంపీపీ పి.ఎర్రనర్సయ్య, ఎంపీటీసీ గీతా సురేష్, కొప్పుల భరత్‌రెడ్డి, తోట నర్సయ్య, అంకిరెడ్డి లింగయ్య, పంది ఉపేందర్, లింగయ్య, నెహ్రూ, సుధాకర్ పాల్గొన్నారు.

మద్దిరాల : సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసిన సందర్భంగా మండల పరిధిలోని కుక్కడం గ్రామ మాజీ సర్పంచ్ గుండ్ల కొమరయ్యను వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫర్మా నాయక్, అంగన్‌వాడీ టీచర్లు హైమావతి, శ్రీవాణి, ఏఎన్ఎం, ఉమ, చిన్ని, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు వెంకటనారాయణ

నూతనకల్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం తండు వెంకటనారాయణ కోరారు. శుక్రవారం తాళ్లసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతలు ఖాజాగౌసుద్దీన్, బోగోజు రఘులు సంయుక్తంగా అందించిన రూ.12వేల విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, భిక్షం, సంధ్యారాణి, అశోక్, దేవరాజు, వెంకటయ్య, అనిత, శోభన్ పాల్గొన్నారు.

ఆరాధ్య ఫౌండేషన్ సేవలను విస్తరించాలి

అర్వపల్లి : ఆరాధ్య ఫౌండేషన్ సేవలను పల్లె పల్లెకు మరింతగా విస్తరించాలని తెలంగాణ ఉద్యమకారుడు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ అన్నారు. శుక్రవారం వారు అర్వపల్లి శివారులోని ఖాజానసీరుద్దీన్‌బాబా దర్గాను సందర్శించారు. అనంతరం జాజిరెడ్డిగూడెం మండల ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులను కలిసి మాట్లాడారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలను, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ వెంకటేశ్వర్లుగౌడ్, కొమ్ము విజయ్‌కుమార్, తాటిపాముల జలంధర్, శిగ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు కావాలి



తుంగతుర్తి : మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య



తిరుమలగిరిలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరేష్

తుంగతుర్తి : ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కోసం దరఖాస్తులు చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో ఓటు హక్కు కలిగి ఉన్న వారు కూడా మళ్లీ కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 2020–నవంబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసిన పట్టాభద్రులు ఫిబ్రవరి 6వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, గుండగాని రాములు, రమేష్, యాకునాయక్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ కోరారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఓటు నమోదుకు ఫిబ్రవరి 6 చివరి తేదీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమ్మిలాల్, సుంకరి జనార్దన్, కందుకూరి లక్ష్మయ్య, బత్తుల శ్రీను, రాపాక సోమేష్, కేతిరెడ్డి సతీష్‌రెడ్డి, శ్రీనివాస్, నాగరాజు, మోహన్, దిలీప్, మురళీ పాల్గొన్నారు.

నూతన ఎస్ఐలకు సన్మానం

అర్వపల్లి : అర్వపల్లి నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఇందనూరి మహేందర్‌నాథ్‌ను శుక్రవారం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు దిర్శనపు కృష్ణమూర్తి కలిసి సన్మానించారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు పందిరి సురేందర్, కొమారి మల్లయ్య పాల్గొన్నారు.

మద్దిరాల : మద్దిరాల ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ మధును కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పాక అమృతమల్లు శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేసు లింగయ్య, శిలివేరు లింగరాజు, ఎలిపెద్ది మల్లారెడ్డి, రవి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పంటల వివరాలు నమోదు

మద్దిరాల : రైతులు పంటల వివరాలను నమోదు అందించాలని ఏడీఏ జగ్గు నాయక్ అన్నారు. శుక్రవారం చందుపట్లలో రైతుల వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి పంటల వివరాలను సేకరించారు. ఆయన వెంట ఏఈఓ శ్వేత, రైతులు వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కస్తూరి శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.